**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

**విజయవాడ,**

**తేది :18 ఏప్రిల్, 2022,**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపిన భారాలను ప్రతిఘటించాలని రాష్ట్ర కమిటీ ప్రజలకు పిలుపునిస్తుంది. పెట్రోలు, డీజిల్, గ్యాసుపై పన్నులను తగ్గించి ధరలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నది. పెంచిన విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని ఏప్రిల్ 16, 17 తేదీలలో కా॥ వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

గత 2 మాసాల కాలంలో ప్రజలపై మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో భారాలను మోపుతున్నది. ఉత్తర ప్రదేశ్ ఎన్నికలు అవడంతోనే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు అమాంతం పెరిగిపోయాయి. మంచినూనె ఇతర నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్యులు సరుకులు కొనలేని దుస్థితి ఏర్పడింది.

దీనికితోడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే నూనె, చక్కెరపై కేంద్రం కోత విధించింది. బియ్యం బదులు నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్నది. రబీలో బియ్యం సేకరణ నిలిపివేసింది. ఈ చర్యలన్నీ ప్రజలపై అదనపు భారం మోపుతున్నాయి. ఆహార భద్రతను దెబ్బతీస్తుంది. నగదు పథకాన్ని ఉపసంహరించుకొని ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి.

మరోవైపు రాష్ట్రంలో ఖజానా నింపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త కొత్త రూపాల్లో ప్రజలపై భారం మోపడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుంది. ఇప్పటికే ఆస్తి పన్ను, చెత్త పన్ను వంటి వివిధ రూపాల్లో ప్రజలపై భారం మోపుతున్న రాష్ట్రప్రభుత్వం కొత్తగా విద్యుత్, ఆర్టీసీ చార్జీలు కూడా పెంచింది. వీటితో సామాన్య ప్రజలపై పెనుభారం పడింది. ఆర్టీసీ టిక్కెట్టుపై డీజిల్ సెస్సు మాత్రమే వేస్తామని మొదట ప్రకటించి ఇప్పుడు కిలోమీటర్లు లెక్కన పది పైసలు నుండి 15 పైసల వరకు పెంచింది. ప్రజలపై వెయ్యి కోట్ల భారం పడనుంది. పల్లెవెలుగు ప్యాసింజర్ కనీస చార్జి మూడు రూపాయలు అదనంగా పెరిగింది. అలాగే విద్యుత్ చార్జీల పెంపుతో 4,300 కోట్ల అదనపు భారం వేసింది. 30 ఏళ్ల లోపు వారికి రూపాయి 37 పైసలు చేసింది 300 యూనిట్ల వరకు కాల్ చెయ్ పేద మధ్య తరగతి వినియోగదారులపై అధిక భారం పడింది. నెలకు 2,500 రూపాయల బిల్లు వస్తుంది. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ కార్యక్రమాల అమౌంట్ విద్యుత్తు చార్జీల పెరుగుదలతో ఆవిరైపోతుంది. ఈ భారం తక్షణంఉపసంహరించుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన ప్రజలకు పిలుపునిస్తున్నది.

పోలవరం ప్రాజెక్టును 2 దశలుగా విడగొట్టి మొదటి దశ పునరావాసానికే నిధులిస్తామని కేంద్రం చేసిన ప్రకటన మోసపూరితమైనది. నిర్వాసితులను నిండా ముంచడానికే ఈ పథకం పన్నారు. మొత్తం ఒకే దశలో నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. 2 దశల పేరుతో కేంద్రం దగా చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని కోరింది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి